విశాలాంధ్ర

కథానిక

మరణించనివాళ్లు

వి. విజయరామరాజు

తండ్రి పోయినప్పటినుండి క్రిష్ణారావు తన స్వగ్రామంలోనే పంతులు పని చేస్తూ వచ్చే 50 రూపాయల జీతంతోనే తను గాక ఎనిమిది మందిని పోషిస్తున్నాడు. డబ్బుంటే యింకా పైచదువు చదువుకోవాల్సిన వయసులో పాడు పరిస్థితులు చదువుచెప్పే పంతులు పనికే బలవంతంగా నెట్టివేశాయి. కాలేజీలో విద్యార్థి జీవితం హాయిగా ఎడిసే దశలో పాపం కటిక దారిద్ర్యంతో నిత్యం యుద్ధంచేస్తూ సంసారాన్నీడ్చుకు వస్తున్నాడు కృష్ణారావు.

మూడవ ఫారము పాసయిన తర్వాత చెల్లెల్ని బడి చాలింపించాడు తమ్ముళ్ళలో ఒకరు 4 వ ఫారమూ, మరొకరు 2 వ ఫారమూ చదువుకున్నారు. తండ్రి మాజీసైనికుడని, బిడ్డలకు ఫీజు లేకుండా చేయాలని పెట్టుకొన్న అర్జీలు విచారించేవాళ్ళు లేరు. ప్రతిసారీ పైనతోటి జీతం కట్టడం పరిపాటిఅయిపోయింది. బ్రతికిచెడ్డ కుటుంబమున్నికనకరంగల గ్రామస్తులు కొందరు అడపాదడపా సాయంచేస్తున్నారు. ఎంత సాయంచేసినా పెద్ద కుటుంబం పిల్లల జీతాలు - ఇంటిఅద్దె - బట్టలు - తిండి!

ఇని, ఉన్నా లేకున్నా ఉన్నట్టే గుట్టుగాకాలం వెళ్ళబుస్తున్నాడు జానకి పెళ్ళి విషయం మాత్రం ఒక పెద్ద సమస్యగా తయారైంది. 'యుక్తవయస్సు వచ్చిన పిల్లని ఇంటిలో పెట్టుకోవడం మంచిదికాదని అమ్మ అనని రోజులేదు. వరాన్వేషణకు పోయిన బ్రోకరోట వెయ్యి నూట పదహార్లు అధమపక్షం అడుగుతున్నాడు. కనీసం వెయ్యినూటపదహార్లు రూపాయిలు కాకుండా, పోనీ పైసలైనావుంటే పది రూపాయలు కాలక్షేపం చేయవచ్చు. చుట్టూరానికి వచ్చిన చుట్టాలను ఆదరించి సంపడం బ్రహ్మప్రళయంగా వుంది.

ఇంతవరకు శాస్తోకూస్తో అడుగుతూ వచ్చిన స్నేహితులుకూడా కష్టాలలోపడి సలిగిపోతున్నారు. రెండు సంవత్సరాల తరబడి వర్షాలులేవు. పొలాలు పంటలులేవు. రైతులు గంజి కేంద్రాలకు పరుగులెత్తి భిక్షకులకంటే ముందు పంక్తిలోపోయి కూర్చుంటున్నారు. కూలీనాలీ జనం చేసేందుకు పనులులేక పొట్టలు చేతపట్టుకొని ఎక్కడికో తమకే తెలియని ప్రదేశాలకు తరలి వెళ్ళిపోతున్నారు.

స్నేహితులు సహాయం చేస్తారని తోచని కనీసం గింజలో, డబ్బో అప్పయినా పుడుతుందనేఆశ యిక లేనే లేదు. రావలసిన నెలజీతాలు మూడవ నెల జాటిలేనేగాని ముట్టడంలేదు. కక్కుర్తిపడి తెచ్చినడబ్బు పదోవంతు జీతాన్ని వడ్డీకింద మ్రింగేస్తున్నవి. ధరవరలుఅసలుజీతాన్నే కొనేస్తున్నవి ప్రభుత్వ పాడువు స్కీములద్వారా రెండవ టీచర్ తగ్గించబడి తానొక్కడే పాఠశాలలో అధికక్రమచేసి అల్లాడుతున్నాడు.

ఎటు చూచినా క్రిష్ణారావుకు కనుచూపు మేరలో ఆశాకిరణం కన్పడ్డం లేదు. భర్తతో సుఖపడుదామని జీవితంగడుపవలసిన అమ్మాయిని చూసి అమ్మచిక్కిసగమై పోతున్నది. ముప్పొద్దులా ఉపవాసం వుండైనాసరే మూడు పూటలా పాఠశాలలో హాజరుగా వుండాల్సిన పంతులు నియమ ప్రకారం పాఠశాలకు హాజరయ్యేడు.

పిల్లలను విదక్షరాల పేర్లను వందవ్రాయమని చెప్పి కుర్చీలో కూర్చుని ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. పాఠాలు చెప్పకుండా విశ్రాంతిలేనుకున్నాడుగాని ఆలోచనలకు విశ్రాంతి లేదు. బుర్ర వేడెక్కుతూనే వుంది. హద్దు-పరిహద్దులేని ఆలోచనా సాగరంలో మునిగిపోతున్నాడు. ఇంతలో పోస్టు జవాను ఒకకవరు ఇచ్చివెళ్ళాడు ఆర్జెంటు - ఎంఆర్జెంటులతో నిత్యం ఆఫీసులనుండి వస్తున్న యిలాటి కాగితాలకు అల వుపడ్డవాడు కాబట్టి తాపీగా కవరు విప్పాడు. "ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవంనాడు స్కూలు పిల్లలందరితోటి మైదానంగాన ఉన్న సెంటరు గ్రామం కూడేముకురావాలి. సెంటరు స్కూళ్ళన్నీ కలిసి ఒకే సభ చేయాలి. ఆనాటిసభకు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు వస్తున్నారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడును. గాన ఎక్కువమంది విద్యార్థులను వెంట తీసుకు రావాలని, హెచ్చరిస్తూ వ్రాయబడియుంది. సంవత్సరం పొడుగు జాపత్తులతులతో కాలము గడపే అభాగ్య పిల్లలకు సంవత్సరానికొకతూరి మిఠాయి పంచిపెట్టే స్వాతంత్ర్యమా యిది? కడకు ప్రభుత్వానికి మిగిలింది పిల్లలూ, మేష్టర్లునా? అనుకుంటూ కాగితాన్ని మడచి జేబులో పెట్టుకున్నాడు.

ఉత్త్వ్వ ఉల్లంఘిస్తే కఠిన చర్య తీసుకొంటామన్న కఠిన వరతుతో వాడలిపోయిన కృష్ణారావు వేకువనేలేచి ప్రయాణ సన్నాహంతో వున్నాడు. రాత్రంతా నిద్ర కాచి అపుడపుడే నిద్రిస్తున్న తల్లి ఈ హడావిడికిలేచింది పల్లెకు పోతున్నాడని తెల్సుకొని, "మళ్ళీ ఏనాళ్ళ కొస్తావో! ఉన్న రెండు మెతుకులు రాత్రి ఆ పిల్లలిద్దరికి పెట్టి ఊరుకో బెట్టాను. నీతో సహా అందరూ పస్తేగదా? మనమిలా ఏధిని బడితే జానకిని ఎవరు చేసుకుంటార్రా!" యిక ఆమె మాట్లాడలేక పోయింది.

ఇదివరకే చెదిరిన అతని మనస్సులో పెనుతుపాను రేగింది. యిప్పుడు జీవితపు అట్టడుగున దాగివున్న లోతు పాతుల్ని గురించి ఆలోచిస్తున్నాడు. అరగంట ఆలోచించినా అంతు చిక్కలేదు. కాని హెచ్చరికతో వచ్చిన తాఖీదు దప్పున జ్ఞాపకం వచ్చింది. 'అమ్మా! యీ నాడు స్వాతంత్ర్యదినోత్సవం. అధికారుల ఆజ్ఞప్రకారం బడిపిల్లలతోటి గూడెం వెళుతున్నా, వీలుంటే ఈ పూటకు పొరుగింట్లో సర్దండి. నేను సాయంత్రం వస్తా అని వెను తిరక్కుండా వెళ్ళిపోయాడు.

"పిల్లలు పస్తుంటే మీటింగేమిటిరా? నీకేమన్నా మతిపోయిందా?" అని అమ్మ అన్న మాటలుకూడా వినిపించుకోలేదు. "వెళ్ళకపోతే పిల్లేదమ్మా" అన్న కొడుకుమాటల్ని కూడా తల్లి వినిపించుకోలేదు. ఎందుకు వీలులేదో, ఎందుకు వెళ్లితీరాలో ఆవిడకు తెలియదు. ఆమెకు తెలిసిందల్లా ఒక్కటే-తన బిడ్డలు! కాపలసిందల్లా ఒక్కటే తన బిడ్డల బ్రతుకు!

పలాకారోహణ తర్వాత, త్రివర్ణ పతాకాలతోటి కోలాహలంగా పిల్లల ఉత్సవం వీధులవెంట సాగుతూంది. ఆకలితోవున్న పిల్లలు ఎందుకు ఊరేగుతున్నారో తెలియదు! తమ వెంట నడిచే మాష్టర్ల వదనాలెందుకంత విషాదంగా వున్నవో తెలియదు. కృష్ణారావుకు తలకొట్టినట్లయింది. కాళ్లీడ్చుకొంటూ వూరేగింపు వెంట వెళ్ళి మీటింగులో కూర్చున్నాడు.

జిల్లాబోర్డు ప్రసిడెంటు అధ్యక్షత వహించారు. సభ ప్రారంభమైంది. మాట్లాడటానికి క్రిష్ణరావు పంపు వచ్చింది. ధన్యవాదాలర్పించిన ఉపన్యాసంలోని మొదటి భాగానికి అధ్యక్షులు సానుభూతిగా క్రిష్ణారావు వంక చూచాడు. ఉపన్యాసాన్ని సాగిస్తున్నాడు.

"దేశానికి స్వాతంత్ర్యం సంపాదించుటకు యితరులందరితోపాటు, ఉపాధ్యాయులు కూడా అనేక త్యాగాలు చేశారు. అట్టి ఉపాధ్యాయులు నేడు యేస్థితిలో వున్నారో ప్రభుత్వం విచారించుటలేదు. యింతకు నేనే ప్రత్యక్ష సాక్షి, గతరాత్రి మాయింటిల్లిపాది కటికపస్తు. కడకు ఆకలేనా ప్రభుత్వము ఉపాధ్యాయులకు ప్రసాదించేది! యిందుకేనా మనం... .. ."

అధ్యక్షుని సానుభూతిచూపులు ఆగ్రహపూరితములుగా మారాయి. ఆపేసి అంటూ అధ్యక్షుడిచ్చిన బేల్తో ఊలిక్కిపడ్డ క్రిష్ణారావు వాక్యాన్ని పూర్తిచేయకుండానే - వేదికపైనుండి కదలి తన స్థానంలో పోయి కూర్చున్నాడు.

క్రిష్ణారావు ఉపన్యాసంపై జిల్లా వ్యాఖ్యానంలేకుండాఅధ్యక్షోపన్యాసం ముగిసింది. ప్రేక్షకులంతా గాఢ నిద్రలోకి జారుకున్నారు. సెంటరు స్కూళ్ళన్నీ కలిసి ఒకటిగా ఆరుగురిని పిలిచి క్రిష్ణారావు పూర్తిఅడ్రసు నోట్ చేసుకున్నాడు.

మీటింగు తర్వాత యింటిదారి పట్టాడు - రాత్రితనకు భోజనంలేదు - కాని ఆ సంగతి తనకిష్టంలేదు జ్ఞాపకం లేదు - తన ఉపన్యాసం - లేక ఉద్యోగభవిష్యత్తు - అవే వందేల - లక్ష సార్లు ఆలోచిస్తున్నాడు. తల్లి - తమ్ములు - సోదరి తిండి, బట్టా, చదువూ, జానకి పెళ్లి!

ఇంటికి పది గజాల దూరంలో వుండగనే తమ్ములిద్దరూ పరుగెత్తుకుంటూ వచ్చి చెరొక చేయి పట్టుకొని యేడుస్తూనే హైస్కూలు జీతం కట్టలేదని, హెడ్మాస్టరు పేర్లు కొట్టివేసి పిల్లలందరినుందరా క్లాసునుండి బయటికి తరిమాడని చెప్పసాగారు. 'ఉపాధ్యాయుల చిడ్డలకు ఉచిత విద్య' అన్న తాటికాయంత పెద్ద అక్షరాలతో పడ్డ ప్రకటన - కాని నిరాశ చేసుకొని యింటికి చేరి బయట మంచంపై కూలబడ్డాడు.

తన చుట్టూ చేరిన ముఖాలే చెపుతున్నాయి. యింటి విశేషాలను, యింటిలోకి పోయి, పెట్టె తెరచి యేదో తీసుకొని బజారువైపు వెళ్ళాడు. అరగంటలో బియ్యం, సప్పు దినుసులు తోటి ప్రత్యక్షమయ్యాడు. జానకి ముక్కుపుడక కాజా చేయిద్దామని దాచియుంచిన అమ్మ మంగళసూత్రమే ఈ వస్తువులన్నిటినీ తెచ్చిందని ఆ ఇంటిలో నుర్వరికీ తెలియదు. నాల్గుపూటలు - నలభై ఎనిమిది గంటలు-యిక నిశ్చింతంగా వుండవచ్చు!

మరుదినం స్కూల్లోవుండగా పోస్టు జవాను వచ్చి జిల్లాబోర్డునుండి వచ్చిన కవరుకు యిచ్చాడు. గుండె దడదడలాడింది. తెరచిచూచాడు. "నీ సర్వీసు అసంతృప్తికరంగా వుంది. కాబట్టి మిమ్మల్ని బోర్డు సర్వీసునుండి తొలగిస్తున్నాం. వెంటనే గ్రామాధికారి గారికి ఛార్జి అప్పగించాలి. అన్న ముక్కలు క్రిష్ణారావుకు మసకమసగ్గా కనుపించాయి. ఆర్డరు చదివి తల పైకెత్తేడు. మనసుకు శాంతి లేదు. పట్టుమని పది నిముసాలు ఆలోచించాడు. బరువెక్కిన తలను చేత్తో పట్టుకొని కష్టంపై యిల్లు చేరాడు. పరస్పరభిన్నాభిప్రాయాలకు సంఘర్షణ ప్రారంభమైంది.

"యేమిటీ ఆలోచన? ఆత్మహత్య ఒక్కటే శరణ్యము! చావంటే భయపడువారే ఆత్మహత్యకు పరికి తనమని పేరు పెట్టారు. పరిష్కారమార్గం చూపలేని నీవు, వున్నా ఒకటే లేకున్నా ఒకటే—"

"కాదు అదెన్నటికీ పరిష్కార మార్గంకాదు. ఆత్మహత్యతో నీవు సాధించేదేవర్గి? నీఅంతాన్ని చూచి మీఅమ్మ మరిజీవిస్తుందా? ఆబిడ్డలగతి యేంకావాలి. ఆత్మహత్య మహాపాతకం. నిరాశా నిస్పృహలమధ్యపడి పరిష్కార మార్గం ధైర్యంలేనివారికి పట్టేదయ్యం ఆత్మహత్య మహాపాతకం రెప్పుడూ తలపెట్టరానిది. జీవితం జీవించడానికే. జీవించడానికి జీవించే పోరాడాలి"

ఈ ఆలోచనలోపడ్డ మనిషి ఎవరెంత బ్రతిమలాడినా తిండికి లేవలేదు. రాత్రల్లా ఆలానే మథనపడి-పడి నిద్రపోయాడు.

నిద్రపోతూ, తాను ఆత్మహత్య చేసుకుంటే ఈకష్టాలుండవుకదా అనుకున్నాడు; అలా అనుకుంటూండగనే నిద్రపట్టింది.

తెలతెల వారుతోంది. ఒక్కసారి తుళ్ళిపడి లేచాడు. ఇంట్లోగోల్లుమని తల్లి ఏడుపుస్వరం వినిపిస్తోంది. కొడుకుని తల్లి కౌగలించుకొని "జానకి లేదు! ఏనూతిలో పడిందో! నాతల్లి నాబిడ్డ" అంటూ గోరున ఏడుస్తోంది.

నరనరం అతనికి తెగిపోయినట్లయింది. నెత్తురు శరీరంలోంచి ఇగిరిపోతున్నట్లనిపించింది...చెల్లెలు, జానకి! పెళ్ళి...ఆత్మహత్య!

గబగబ ఇల్లంతా గాలించాడు. ఏ బావిలో పడిందో! పెద్దతల్లి! బోటబోట నీళ్ళు రాలుతున్నాయి.

రాత్రి చదువుకుని సగం పేజీలను విప్పి బోర్లించిన జానకి పుస్తకం కనిపించింది. పుస్తకంలో జానకి ఉత్తరం, పలకరించింది.

"అన్నయ్యా! చేదుకుంటున్నాను. క్షమించు. ఈ కుటుంబం నీ తలమీద పడింది. అమ్మ తమ్ముళ్ళు నేను; నా పెళ్ళి. నా కోసం సిగ్గుగా వుంది. నా పెళ్ళికోసం నువ్వూ అమ్మాపడే బాధను చూస్తుంటే; అంగుళం అంగుళం నీ శరీరం, హృదయం తరిగిపోతున్నాయి. రోజుకు రోజుకు నీ ఆత్మ క్షీణిస్తోంది. నా కష్టాల్ని నేనే భరించదలచుకుని నేనీ నిశ్చయానికి వచ్చాను.

ఆత్మహత్య ... ఆత్మహత్య ... చేసుకుందామని నువ్వనుకుంటున్నావ్. ఎంత అన్యాయం! పిరికివాడు నిత్యం చచ్చిపోతూనే వుంటాడు. ధైర్యవంతులు మరణించరు నువ్వు ధైర్యంతో నిలబడు.

నేను అతిత్వరలో నా ట్రెయినింగ్ పూర్తి చేసుకు వస్తాను. నాలుగయిదు రోజులైనా ఒకటే ఆలోచనను మన పక్కింటి డాక్టరమ్మగారు నాకు చెబుతూ వచ్చారు; ఇప్పుడు చెప్పడమే కాదు; సహాయం చేశారు; నర్సింగ్ కోర్సుకు వెళ్ళమని ఆశీర్వదించింది. సహాయం చేస్తానంది.

అమ్మకు ధైర్యంచెప్పు. అక్క-అక్క-అని కలవరించే తమ్ముళ్ళని ఆదరించు నేను ట్రెయినింగ్ పూర్తి చేసుకుని వస్తాను."

జానకి.

చెల్లెలు రాసిన ఉత్తరం చదువుతుంటే, అతని హృదయం అల్లకల్లోలమైంది. కనులముందు ఉత్తరంలోని పంక్తులు కనిపించసాగాయి; ఎంతపిరికితనం! జీవితంతో పోరాడలేక, ఆత్మహత్య చేసుకోడం! జానకి... నిజం!

పిరికివాళ్ళు ఎప్పుడూ చనిపోతూవుంటారు; ధైర్యవంతులు మరణించరు. జానకి ధైర్యవంతురాలు!

రాలను మలచి దృశ్య సంగీతాన్ని సృష్టించిన ఆంధ్ర శిల్పుల రూపకల్పన

రాతిలో మలిచినాని, వర్ణాలు పూసినాని రూపాలను కల్పించే కళను రూపకళ అంటారు.

ఆంధ్రులరూపకళ పుట్టు పూర్వోత్తరాలను తెలుసుకోవాలంటే ముందు భారతదేశపు రూపకళలను, వాటిని తెలుసుకోవాలంటే ప్రపంచ కళా చరిత్రను సంస్మరించవలసి వుంటుంది.

మానవుడు మొట్ట మొదట 30 వేల సంవత్సరాలకు పూర్వం రూపకల్పన ప్రారంభించినట్లు స్పెయిన్ దేశంలోని గుహా చిత్రాలవల్ల తెలియవస్తోంది. వాటికి ఇంచుమించు సమకాలీనమైన చిత్రాలు మన దేశంలో మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ మున్నగు ప్రాంతాలలోకూడా కానవస్తున్నాయి.

తనకు గోచరించే బాహ్య ప్రకృతికి ప్రతి కృతి రచించాలనేది మానవునిలో సహజంగా పుట్టేవాంఛ ఆ వాంఛా ప్రేరణవల్ల ఆదిమానవులు కొవ్వు జంతు రక్తం మున్నగువాటితో చిత్రాలు రచించారు.

ఆంధ్రశిల్పులు రాలను మలిచిచేసిన రూపకల్పన ఏ యే కాలాలలో ఎలా పరిణామ పొందుతూ వచ్చిందో, వారు భారతీయ రూపకళల వికాసానికి ఎంతవరకు తోడ్పడ్డారో, యితరప్రదేశాలు, పడమటిదేశాల కళలకుగల పోలికలు, వ్యత్యాసాలు ఏమిటో శ్రీ సంజీవదేవ్‌గారు ఈ వ్యాసంలో విపులంగా వివరించారు.

అయితే వాటి చిత్రరచన కేవలం కళాదృష్టితో కాక ఉపయోగదృష్టితో సాగింది. ఒక జంతువురూపాన్ని చిత్రించి దానికొక బల్లెం గుచ్చుతే అడివిలోవున్న అలాంటి జంతువు సులభంగా మరణించగలదని ఆది మానవుల విశ్వాసం. ఇలా ఉపయోగంతో ఆరంభమైన కళ క్రమంగా సౌందర్య కల్పనకు దారి తీసింది.

ఈ ఆదిమానవునితో ఆరంభమైన రూపకళ ఏయే పరిణతిని చెందిందో తిరిగి మొహంజొదారో కాలంవరకు తెలుసుకొనడానికి తగిన ఆధారాలేవీ మిగలలేదు.

మొహంజొదారో కాలంలో ద్రావిడుల సభ్యత (నాగరికత) చాలా ఉన్నత స్థితిలో వుండేదని తెలుస్తుంది. నాటి ఆర్యులు సంస్కృతి తప్ప సభ్యత ఎరుగరు.

ఇక ఆంధ్రులు ఆర్యులా ద్రావిడులా అన్న వాదం ఒకటి వున్నది. నిజానికి ఆర్యద్రావిడ సంస్కృతి సభ్యతల సమ్మిశ్రమమే ఆంధ్రులు.

ఆంధ్రుల కల్పన

శాతవాహనులు క్రీస్తుపూర్వం ఒకటి రెండు శతాబ్దాలనుంచి క్రీస్తుశకం ఒకటి రెండు శతాబ్దాలవరకూ దేశాన్ని ఏలేరు. వీరుఒక్క ఆంధ్రదేశాన్నే గాక మగధను కూడా పాలించారు.

అజంతా గుహాలలో మొట్టమొదటి గుహాలు ఆంధ్రులసృష్టి. అలాగే సాంచీ ప్రాకార తోరణంకూడా ఆంధ్రుల నిర్మాణమేనని చరిత్రకారులంతా ఉద్ఘోషిస్తున్నారు. సాంచీ ప్రాకార శిల్పం ఒక దృశ్య సంగీతం. అక్కడి పోగారింపుపని తెలుగు శిల్పుల ప్రతిభను నేనోళ్ళ గానం చేస్తోంది.

సర్వతోముఖ ప్రతిభ

సర్వతోముఖ ప్రతిభవుంటేనేకాని శిల్పికాజాలడు. శిల్పి కాదలుచుకొన్నవాడు ముందు చిత్రకళను నేర్చుకోవాలి. చిత్రకళను నేర్చుకోవాలంటే ముందు నాట్యకళను తెలుసుకోవాలి. నాట్యకళను తెలుసుకోవాలంటే సంగీత మర్మాన్ని పూర్తిగా గ్రహించవలసి వుంటుంది. సాహిత్యంలో అభినివేశం సంపాదిస్తేకాని సంగీత మర్మం తెలియరాదు. అందుకని శిల్పికి సర్వతోముఖ ప్రజ్ఞ అవసరం.

అసలు శిల్పి అంటే కళాకారుడని అర్థం. నేడు మనం కళ అని దేన్ని పిలుస్తున్నామో అదంతా శిల్పం. దారు శిల్పం, దంత శిల్పం, కావ్య శిల్పం, నాట్య శిల్పం అని ఇలాగ కళ అనే అర్థంలో పూర్వం మనం శిల్పం అని నాడే వారం. ఇప్పటికీ ఇతర భాషలన్నింటిలోనూ అర్థిస్టు కళాకారుడు అనడానికి శిల్పి అనే అంటారు.

నాగార్జున కొండ

ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండ శిల్పం వెలిసింది. ఈ కొండమీద బుద్ధుని జాత కథలన్నింటిని తెలుగు శిల్పులు మలిచారు. నాగార్జునాచార్యుడు కొండరసుకుంటున్నట్లుగా ఆంధ్రుడు కాదు. అతడు వీరాదు దేశస్థుడు. ఇక్కడి విశ్వవిద్యాలయంలో ఆయన ఆచార్యత్వం వహించాడుఅంతే

ఇక్ష్వాకుల కాలంలో చిత్రలేఖనం కానరాదు.

నీరి తర్వాత పల్లవరాజుల కాలంలో తిరిగి రూపల్పన గొప్పగా వికసించింది. ఒక్క భారతదేశంలోనే కాక ప్రపంచంలో మరెక్కడా కానరాని అపూర్వ శిల్పం మహాబలిపురంలోవుంది మహాబలిపుర శిల్పులు జంతువులను పక్షులను రాతిలో మలిచారు. తమ పరిసర ప్రజా జీవితాన్ని చిత్రించారు.

కడమ శిల్పాలలో కల్పనావాదం (ఆదర్శవాదం) కానవస్తుంది. కాని మహాబలిపుర శిల్పంలో చూచిన వాస్తవికత గోచరిస్తుంది.

ఇది పల్లవరాజుల కాలం నాటి పురుషోత్కట సంస్థానంలో నిల్చున్న వాసుదేవాలయంలో భవ్యచిత్రాలు మనకు నేటికీ మిగిలాయి. ఈ చిత్రాలకు అజంతాతో సమాన ప్రతిపత్తి వున్నది. తర్వాత వచ్చిన చాళుక్యుల కాలంలో కూడా కొంత శిల్ప సృష్టి జరిగింది.

మనదేశంలో విశ్వదృష్టిని ఆకర్షించిన శిల్పం అమరావతి. ఇది గ్రీకోగాంధార శిల్పం. మన శిల్పులలో కల్పనావాదం ఎక్కువ. కానిగ్రీకోగాంధార శిల్పుల మూర్తి కల్పనలో స్నాయువుపుట్టి దేహయష్టి పూర్ణంగా వుంటుంది. ఇంకకీ ఈగ్రీకోగాంధార శిల్పులు ఆంధ్రదేశం వచ్చారోలేక మన శిల్పులు అక్కడకు వెళ్లి నేర్చుకొన్నారో తెలియదు.

కళింగగాంగులకాలంలో స్థానత్యం (వాస్తుశిల్పం) ఉచ్ఛస్థితికి వెళ్ళింది. ఒరిస్సాలోని కోణార్క దేవాలయం అందుకు చక్కని ఉదాహరణ. ఈదేవాలయ శిల్పాన్ని ఆంధ్ర శిల్పులు మలిచారు.

పల్నాడులోవున్న గొలిశిల్పం అమరావతి, నాగార్జునకొండ శిల్పాలతో బుట్టువు. నేడీశిల్పఖండాలన్నీ విదేశాలలో వున్నాయి.

స్వాతంత్ర్య సంపాదన కాలంలో బ్రిటిషువారితో అనేక ఒడంబడికలు జరిగాయి. కాని మన శిల్పాలను తిరిగి రాబట్టుకొనే విషయంలో సమగ్రమైన ఒడంబడిక ఏదీ జరగకపోవడం, దాని కొరకు ఇంతవరకూ దేశంలో తగినంత ఆందోళన జరగకపోవడం విచారకరమైన విషయం.

సంజీవదేవ్

భారతీయ చిత్రలేఖనం జహాంగీరు, షాజహాను చక్రవర్తుల కాలంలో బాగా వికసించింది. తిరికాలంలో మొగల్ చిత్రకళ పర్షియన్ పరిణామాన్ని విస్మరించి భారతీయ రూపాన్ని ధరించింది. జహాంగీరు కొప్ప చిత్రకారులను రావించి తన చుట్టూ గోచరించే జీవితాన్ని చిత్రించడానికి నియమించాడు. చిత్రకళలో నాడు పెంపొందినంత వాస్తవికత ఎన్నడూ వృద్ధిపొందలేదు.

కల్పన - వాస్తవికత

ప్రకృతికి ప్రతికృతిని రచించాలని మానవునిలో సహజంగా జనించే కోరిక వల్ల వాస్తవికత పుట్టింది. ఆ వాస్తవికతకు అదనంగా తన ప్రతిభను ప్రదర్శించాలనే ఆకాంక్షవల్ల కల్పన - లేక ఆదర్శవాదం ఉత్పన్నమైంది.

ఈ కల్పన ఆధ్యాత్మిక వాదమని, వాస్తవికత ఆధిభౌతిక వాదమని కొంతమంది వ్యాఖ్యానించి పడమటి దేశాల వారిది భౌతికవాదమనీ, తూర్పుదేశాల వారిది ఆధ్యాత్మికవాదమని అంటున్నారు. కాని అది సరికాదు.

పశ్చిమదేశాలలో పునరుజ్జీవన యుగానికి పూర్వం వాస్తవిక దృష్టి అంతగాగోచరించదు. వారి చిత్రాలన్నీ మూడు ఆయతనాలను రూపించే వెలుగు నీడల్లో కాక సమతల వేదన చిత్రాలుగా వుండేవి.

అలాగే భారతీయులలో చాలా కాలంనుంచీ వాస్తవవాదం కనిపిస్తుంది. అయితే వీరికి దృష్టి క్రమం (పెర్‌స్పెక్టివ్) తెలియదని కొందరంటారు. దర్గరగావున్న చెట్టును పెద్దదిగాను దూరంగావున్న కొండను చిన్నదిగాను చిత్రించడం దృష్టిక్రమం. అది మన కంటికి అలాగే కనిపిస్తుంది కాబట్టి అదే వాస్తవవాదం అని అంటారు.

అయితే మనం ఒక చిత్రాన్ని రచించేముందు దాన్ని మనస్సులో చిత్రించుకొంటాం. ఒక వస్తువును జూస్తున్నామంటే అందుకు కన్ను ఉపకరణమేకాని అసలు చూసే వస్తువును మనస్సు కనక చెట్టు చిన్నగాను కొండ పెద్దగాను వుండే సహజ స్థితిని ఉన్నదున్నట్లు చిత్రించడమే వాస్తవికత అని మరొకవాదం.

భారతీయులు చిన్న చెట్టును చిన్నదిగాను పెద్ద కొండను పెద్దదిగాను చిత్రించేవారు.

నవ్య యుగం

భారతదేశపు కళలన్నింటితోపాటు ఆంధ్ర శిల్పంకూడా కొంతకాలంపాటు స్థంభించింది. తిరిగి స్వదేశీ ఉద్యమంతో చిత్రకళోద్యమంకూడా తలెత్తింది.

కలకత్తాలో హావెల్ అను నతను శ్రీ అవనీంద్ర నాథుని సహాయంతో నవబెంగాల్ శైలిని వైకిలెచ్చే ప్రయత్నం చేశాడు.

ఆంధ్రదేశంలోకూడా ఈ ఉద్యమం పొడనూపింది. బందరు జాతీయ కళాశాలలో శ్రీ ప్రమోద కుమార ఛటోపాధ్యాయ, చక్రవర్తిగార్లను పిలిపించి కొంతమంది చిత్రకళా భ్యాసం చేశారు.

నేడు ఆంధ్ర దేశంలో మూడు ప్రధానమైన శైలులున్నాయి. అందులో రెండు బెంగాలు శాఖలు, ఒకటి బొంబాయి శాఖ.

శ్రీ ప్రమోదకుమార ఛటోపాధ్యాయ వద్ద అభ్యసించిన అడివి బాపిరాజు, కాతా రామమోహనశాస్త్రి, ఆనంద మోహనశాస్త్రి మొదలైన వారిదొక శాఖ.

మద్రాసు చిత్రకళాశాలలో శ్రీ దేవీ ప్రసాదరాయచౌదరివద్ద అభ్యసించిన వారిది మరొక వంగ శాఖ.

మూడవది శ్రీ దామెర్ల రామారావుగారిది. ఈయన మాత్రం బొంబాయి శైలిని అవలంబించినా తెలుగు రూపాలను, తెలుగు వాతావరణాన్ని చిత్రించారు ఈయన అనుయాయులది మూడవశాఖ.

ఇలాగ చిత్రకళ కొంతవరకు వస్తున్నదే కాని శిల్పం మాత్రం వృద్ధిచెందడము లేదు. నర్సరావుపేటలో కొంతమంది ముస్లిములు శిల్పకళ వృత్తిగా గలవారున్నారు. వారు చక్కని శిల్పులు. అయితే నేం, ఎవరో ఎప్పుడో దేవాలయం కట్టించదలుచుకున్నప్పుడు తప్ప వారిని పిలిచే నాథుడు లేడు. అందుకని పోషణలేక ఆ కళ నశిస్తోంది.

మెరిసేప్రతిదీ బంగారం కానట్లే
పతి రంగు అద్దం నిజమైనట్కూక
కాదు. నులోచనాల నెప్పుడు
నమ్మకమైన చోట, కొనాలి.
(మేనేజరు పోహూం మరియు కార్టానా)
డాక్టర్.యస్.ఎం.లుఖ్మాన్‌గారు
కంటివైద్యులు, మరియు
నులోచనాల నిపుణులు
సుల్తాన్‌బజార్. హైదరాబాద్ద
ఫోన్.నెం. ——→ 5277.

స్టేషన్‌వద్ద శ్రీశ్రీ, శ్రీ నాగేశ్వరరావుగారలకు, స్వాగత
ఉపన్యాసం అధ్యక్షులు కార్యకర్త శ్రీ [illegible]

విలాప - శాప - గీతి

★ ★ ★ శ్రీ రమణారెడ్డి ★ ★ ★

రణ రాక్షసి విద్యుజ్జ్వాలాంగులిలో పుట్టిన
వక్రించిన శాస్త్రజ్ఞుల దుర్మేధలు మథియించిన
హిరోషిమాను శాపంవలె లిప్తలోన హరియించిన
ప్రపంచ యువ కపోతం నిమిత్తంరాబందై చరిస్తున్న
లయ శక్తిని గర్హించాం కోటాను కోట్ల జనులం;
మీరూ గర్హించారు, కాని నేడు మీ యందున
జీవ ద్విద్యుద్వలయాగా లేర్పడినై; మీ నాడులు
పురిపెట్టినట్లు నీలిగినై; ఇద్దరు పసిబిడ్డల
మాతాపితలైన మీ మిథునం, లోకం ముందర
నిరపరాధియై కూడా, శిక్షకు లోనవుతుంటే
నిశ్శక్తులవలె గొంతులు నినదించీ ఫలంలేక
మహజరు లంపిన్నీ ఫలంలేక, ఒక రిద్దరు
విధియించిన యమ దండనముందు, మేము
ఖండాంతర దేశాంతర వర్ణాంతర ప్రజాకోటి
నివ్వెరపడి వున్నాము, ఫీటు కొట్టబడ్డాము.

* * *

మీరే నేరమనేగి చేసివుంటే, మరి ఇల్యూ
ఎహ్రెన్‌బర్గుచేసిన దానికి పేరేమిటి?
మీరే నేరమనేది చేసివుంటే జీన్ ఆఫ్
కేంటర్బరీ చేసిన దానికి పేరేమిటి?
మీరే నేరమే చేసివుంటే పాబ్లో
పికాసో చేసినదానికి పేరేమిటి?
మీరే నేరమనేది చేసివుంటే జోలియట్
క్యూరీ చేసినదానికి పేరేమిటి?
ప్రపంచమంతాచేసిన యీ క్రొత్తనేరానికి
సర్వమానవ ప్రపంచమే వధ్యం!
అమెరికా న్యాయపీఠానికి దృష్టివుంటే
మానవుల శాంతి కాంక్షకు శిక్ష మృత్యువు!

* * *

ఏమీ అనుమానం లేదిప్పుడు, మీ పుట్టిన భూమిలో
జఫర్సన్ విత్తిన న్యాయం, లింకన్ పోరిన ధర్మం,
విట్మన్ పాడిన నేస్తం, వేరు చచ్చిపోయింది,
పోగా మ్రోడును చూపి నమ్మమంటున్నారు వృక్షమని
అమెరికా జరసంధించిన పాపిష్టి మాంస శకలాలు
మెకార్థీ మెకార్థర్ హూవర్ ఐసెన్‌హోవర్ ప్రముఖులు;
న్యాయం వాదించేదీ విచారించేదీ శిక్షలు
విధించేదీ నిర్వర్తించేదీ ఒకరే అయినప్పుడు
న్యాయమూర్తి గూఢచారి వృత్తికి దిగినప్పుడు
శాసనసభ సభ్యుడొకడు దండధారి అయినప్పుడు
అనుమానం లేదిప్పుడు ఆ దేశం వధ్య!

* * *

డ్రూపియర్సన్‌వంటి మర్యాదస్థుడైన గొప్ప
పత్రికా రచయితపై మెకార్థీ కాలువిసరగనే
హూవర్ఫాస్టువంటి ఆత్మపక్షపాత గొప్ప
కళాకారుని నసల మంట నోటపడగనే,
ఓవెన్ లేటిమోర్‌వంటి విదేశీయుని పిల్చి
నైదేశిక నీతి చదువు బోసుని నిలుపగనే
పాల్‌రోబ్సన్‌వంటి మాన్యుడైనగొప్ప
గ